# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 17-3-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:103 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ఎప్ స్టీన్ ఫైల్స్‌తో లింక్..

సంచలనం సృష్టించిన ఎప్ స్టీన్ ఫైల్స్‌లో తన ప్రస్తావన కూడా ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండటంతో కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి కుమార్తె రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, తనపై ఆన్‌లైన్ సోషల్ ప్లాట్‌ఫామ్‌ల్లో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై పరువు నష్టం దావా వేశానని ఆమె వెల్లడించారు



### అసెంబ్లీ ఆవరణలో 'తెలంగాణ తల్లి'

# విగ్రహావిష్కరణ

**ఈ విగ్రహం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనమన్న రేవంత్**

- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్, మల్లు భట్టి, పలువురు మంత్రులు
- తెలంగాణ శాసనసభ ఆవరణలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది
- దేశానికి వారు అందించిన గొప్ప సేవలను స్మరించుకున్నారు

హైదరాబాద్,మార్చి16,(నిజం చెపుతాం)
తెలంగాణ శాసనసభ ఆవరణలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర గౌరవానికి, సంస్కృతికి ప్రతీకగా నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిష్టించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



### యుద్ధంపై

# ఫేక్ పోస్టులు

- యూఏఈలో 19 మంది భారతీయుల అరెస్టుకు ఆదేశాలు
- యుద్ధంపై తప్పుడు సోషల్ మీడియా పోస్టుల వల్లే చర్యలు
- నిందితులపై కఠిన చట్టాల కింద వేగంగా విచారణ

ఇంటర్నెట్ డెస్క్,మార్చి16
పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ఈ ఘటనలో మొత్తం 35 మందిని అరెస్ట్ చేయగా, వారిలో 19 మంది భారతీయులు ఉండటం గమనార్హం.

### దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్

# కొరత లేదు

- అన్ని రాష్ట్రాలలో ఎల్పీజీ స్టాక్ ఉందన్న కేంద్ర ప్రభుత్వం
- గృహ వినియోగదారుల కోసం 100 శాతం స్టాక్ ఉందన్న కేంద్రం
- హర్మూజ్ జలసంధి వద్ద భారత నౌకలు క్షేమంగా ఉన్నాయని వెల్లడి
- ఎల్పీజీ క్యారియర్ నౌక శివాలిక్ సాయంత్రం భారత్ చేరుకుంటుందని వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి16,(నిజం చెపుతాం)
వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది.పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది.పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది.




### వాహనదారులకు

# అలర్ట్..

- ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ ధర పెంపు
- ప్రస్తుతం ఉన్న 3,000 నుంచి 3,075కి పెంపు
- ఏప్రిల్ 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి

న్యూఢిల్లీ,మార్చి16,(నిజం చెపుతాం)
జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చింది. ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ రుసుమును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.3,000గా ఉన్న ఈ పాస్ ధరను రూ.75 పెంచి రూ.3,075గా నిర్ణయించింది.

### మూడు రోజుల

# నష్టాలకు బ్రేక్

- గత మూడు రోజులుగా స్టాక్ మార్కెట్ సూచీలు పతనం
- నేడు ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్ల జోరు
- మార్కెట్లకు అండగా నిలిచిన ఆటో, బ్యాంకింగ్ షేర్లు
- సెన్సెక్స్ 939, నిఫ్టీ 257 పాయింట్ల లాభంతో ముగింపు



న్యూఢిల్లీ,మార్చి16,(నిజం చెపుతాం)
దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో ముగిశాయి. గత మూడు రోజులుగా కొనసాగుతున్న నష్టాలకు బ్రేక్ పడింది. ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్ల జోరు పెరగడంతో సూచీలు పుంజుకున్నాయి. ముఖ్యంగా ఆటో, బ్యాంకింగ్ రంగాల షేర్లు మార్కెట్‌కు అండగా నిలిచాయి.సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 939 పాయింట్లు (1.26 శాతం) లాభపడి 75,502.85 వద్ద స్థిరపడింది.అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 257.70 పాయింట్లు (1.11 శాతం) పెరిగి 23,408.80 వద్ద ముగిసింది. అయితే, ప్రధాన సూచీలు లాభపడినా బ్రాడర్ మార్కెట్లలో బలహీనత కనిపించింది.



### తైవాన్ వద్ద మళ్లీ చైనా

# దూకుడు

- రెండు వారాల విరామం తర్వాత తైవాన్ వద్ద మళ్లీ చైనా సైనిక కార్యకలాపాలు
- ఒక్కరోజులో 26 యుద్ధ విమానాలు, 7 నౌకలను గుర్తించినట్లు తెలిపిన తైవాన్

ఇంటర్నెట్ డెస్క్,మార్చి16
తైవాన్ జలసంధిలో గత రెండు వారాలకు పైగా కొనసాగిన అసాధారణ నిశ్శబ్దానికి తెరపడింది. చైనా తన సైనిక విమానాలు, నౌకలతో మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. గడిచిన 24 గంటల్లో తమ ద్వీపం చుట్టూ 26 చైనా సైనిక విమానాలు, 7 నౌకలు సంచరించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం ఉదయం వెల్లడించింది.

### నాటో దేశాలకు

# ట్రంప్ వార్నింగ్

- హర్మూజ్ తెరిచేందుకు తమతో కలిసి రావాలని పిలుపు
- యుద్ధ నౌకలను పంపించాలని నాటో దేశాలకు సందేశం
- నాటో తన బాధ్యత నెరవేర్చకుంటే భవిష్యత్తు కష్టమేనని హెచ్చరిక

ఇంటర్నెట్ డెస్క్,మార్చి16
పశ్చిమాసియా యుద్ధం ముదురుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన యూరోపియన్ మిత్రదేశాలపై నిప్పులు చెరిగారు. నార్త్ అట్లాంటిక్ ట్రెటీ ఆర్గనైజేషన్ (నాటో) భవిష్యత్తుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుత పరిస్థితి "చాలా దారుణంగా" ఉందని వ్యాఖ్యానించారు. ఇరాన్ అడ్డంకుల వల్ల మూతపడిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు తమతో కలిసి రావాలని నాటో కూటమిని ఆయన డిమాండ్ చేశారు.హర్మూజ్ జలసంధి ద్వారా చమురు పొందుతున్న దేశాలు తమ



సొంత నౌకల రక్షణ కోసం ముందుకు రాకపోవడాన్ని ట్రంప్ తప్పుబట్టారు.అందరి కోసం అమెరికా ఒక్కటే కాపలా కాయలేదు. ఈ కీలక మార్గాన్ని తెరిపించేందుకు జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు తమ యుద్ధనౌకలను పంపించాలి.



### తగ్గుముఖం పట్టిన

# బంగారం ధరలు

- వారం రోజుల్లో గణనీయంగా తగ్గిన బంగారం ధరలు
- హైదరాబాద్‌లో తులంపై రూ.2,000 పైగా పతనం
- పసిడి బాటలోనే నడిచిన వెండి.. తగ్గిన ధర

హైదరాబాద్,మార్చి16,(నిజం చెపుతాం)
గత వారం రోజులుగా బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశంలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, చెన్నైలలో పసిడి రేట్లు గణనీయంగా దిగివచ్చాయి. మార్చి 9 నుంచి 15వ తేదీ మధ్యలో 10 గ్రాముల బంగారంపై సుమారు రూ.2,000 వరకు తగ్గగా, వెండి ధరలో కూడా భారీ పతనం నమోదైంది. కొనుగోలుదారులకు ఇది కాస్త ఊరటనిచ్చే అంశం.

### ఎన్నికల హామీలపై అసెంబ్లీ సమావేశాల్లో

# కాంగ్రెస్‌ను నిలదీస్తాం

- తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు షురూ
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలన్న కేటీఆర్
- వాటికి చట్టబద్ధత కల్పించి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్

హైదరాబాద్,మార్చి16,(నిజం చెపుతాం)
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా, అసెంబ్లీకి వెళ్లేముందు ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గన్‌పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.



### రామాయపట్నం నుంచి

# కడపకు రైల్వే లైన్

- రాష్ట్రంలో పోర్టుల ప్రగతిపై చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రాన్ని ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశం
- మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పనులు వేగవంతం చేయాలని సూచన

అమరావతి,మార్చి16,(నిజం చెపుతాం)
ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.



# అక్రమ ఆరాస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు

ఇచ్చోడా, (గుడిహత్నూర్) మార్చ్ 16 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)రైతు భరోసా నిదులు విడుదల కొరకు బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన గుడిహత్నూర్ మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులని నేడు గుడిహత్నూర్ మండల ఎస్ ఐ శ్రీకాంత్, వారి బృందానితో కలిసి ముందస్తు అరెస్ట్ చేశారు..ఈ సందర్బంగా బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టులకు బయపడమని. కాంగ్రెస్ సర్కారు రేవంత్ రెడ్డి ఇచ్చినా హామీలను నెరవేర్చే వరకు.. రైతుల తరుపున పోరాడుతూనే ఉంటామని రైతు భరోసా నిధులు విడతల వారీగా కాకుండా ఒకేసారి వెయ్యాలని అన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను. 420 హామీలను అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామని అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని




ఆపలేరని అన్నారు...అరెస్ట్ ఐన వారిలో డోంగర్ గావ్ సర్పంచ్ ఇమ్రాన్ లాల, పి ఏ సి ఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మాధవ్ తెలంగే, దోమకొండ సుధాకర్, రాము సిందే, కొత్తూరీ రవి, తదితరులు ఉన్నారు.

# కామన్ పల్లిలో గాడి తప్పిన '99 రోజుల యాక్షన్ ప్లాన్'




**●గ్రామ కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలు..**

**●ప్రజాప్రతినిధులకు అందని సమాచారం!**

జన్నారం,మార్చ్ 16,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక' కామన్ పల్లి గ్రామంలో లక్ష్యం తప్పి సాగుతోంది.గ్రామాభివృద్ధిని పరుగులు పెట్టించాల్సిన ఈ కార్యక్రమం,అధికారుల నిర్లక్ష్యం మరియు ఏకపక్ష నిర్ణయాల వల్ల వివాదాలకు కేంద్రబిందువుగా మారింది.

నిబంధనలు బేఖాతర్.. ఇష్టారాజ్యంగా పాలన

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ సభలు నిర్వహించి,ప్రజాప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ ఈ ప్లాన్‌ను అమలు చేయాలి.కానీ,కామన్ పల్లిలో గ్రామ కార్యదర్శి వ్యవహారశైలి దీనికి విరుద్ధంగా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఏ పనులు చేపడుతున్నారో,నిధులు ఎలా ఖర్చు చేస్తున్నారో కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఉప సర్పంచ్‌కు తప్పని అవమానం!

గ్రామ పరిపాలనలో కీలక పాత్ర పోషించాల్సిన ఉప సర్పంచ్‌కు కనీస సమాచారం ఇవ్వకుండానే యాక్షన్ ప్లాన్ పనులను ఇష్టారాజ్యంగా నడిపిస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రోటోకాల్ పాటించకుండా,ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా ఒక అధికారి తన సొంత నిర్ణయాలతో ముందుకు వెళ్లడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

"ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి,గ్రామ కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.ఉప సర్పంచ్‌కు కూడా సమాచారం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే." - స్థానిక గ్రామస్తుల ఆవేదన

ప్రభుత్వ లక్ష్యానికి గండి

గ్రామాల్లో పారిశుధ్యం,మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ 99 రోజుల ప్రణాళికను ప్రవేశపెట్టింది.అయితే,క్షేత్రస్థాయిలో సమన్వయం లోపించడం వల్ల అభివృద్ధి పనులు నామమాత్రంగానే సాగుతున్నాయని,దీనివల్ల ప్రజలకు అందాల్సిన ఫలాలు అందడం లేదని స్పష్టమవుతోంది.

డిమాండ్

ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,కామన్ పల్లిలో జరుగుతున్న పరిణామాలపై విచారణ జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు.పారదర్శకత లేని అధికారులపై చర్యలు తీసుకుని,యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల

# విద్యార్థులకు 'ఫైర్ సేఫ్టీ'పై అవగాహన!!





జన్నారం,మార్చ్ 16,(నిజం చెపుతాం న్యూస్)

జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో గల రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన మరియు భద్రత కల్పించేందుకు విద్యార్థులకు అగ్ని మాపక శాఖ వారోత్సవాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడుతూ..అగ్ని ప్రమాదాల నివారణ,భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరంగా తెలియజేశారు.అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా సరైన విధంగా ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు.అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే బయటకు ఎలా వెళ్లాలి,ఫైర్ ఎక్స్టింగ్విషర్ ను ఎలా ఉపయోగించాలి,అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై మరింత బాధ్యతను పెంపొందించారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండి అగ్ని ప్రమాదాలపై అవగాహన,నివారణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మంచి అవగాహన కల్పించింది.విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి భద్రతపై ముఖ్యమైన విషయాలను నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్,కరస్పాండెంట్ ఎర్ర సంపత్,డీన్ హేమలత షిండే,ప్రిన్సిపల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో

# నిర్విరామంగా కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమం..



ఇచ్చోడా, (ఆదిలాబాద్) మార్చ్ 16 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి పేద రైతు కుటుంబం లో పుట్టి స్వయం కృషితో ఎదిగారు. పేదల కడుపు నింపాలన్న పెద్ద మనస్సుతో మూడేళ్ల కిందట చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విరామంగా సాగుతోంది. అమెరికా నుండి ఆదిలాబాద్ కు వచ్చిన తర్వాత కేఎస్ఆర్ ఫౌండేషన్ ను స్థాపించి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి గారి క్యాంపు కార్యాలయం ప్రజాసేవా భవన్ లో ప్రతిరోజూ ఎంతోమంది ఆకలి తీర్చుతూ నిత్యాన్నదాత గా ప్రశంసలు అందుకుంటున్నారు. అన్నిదానాల్లో కెల్లా ఆకలి తీర్చే అన్నదానం గొప్పదన్న ఆలోచనతో ఇంత మంచి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నిత్యాన్నదాన క్షేత్రానికి ప్రతీ రోజు పరిసర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో వచ్చి భోజనం చేస్తున్నారు. ఒక మంచి ఆలోచనతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కంది శ్రీనివాస రెడ్డి ని జిల్లా ప్రజలు నిండు మనస్సుతో అభినందిస్తున్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడా, మార్చ్ 16 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)నేటి నుంచి ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఘన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, ఆరు గ్యారెంటీలకు ఏది చట్ట బద్ధత, కాంగ్రెస్ సర్కారు కు లేదు నిబద్దత అని ప్లేకార్డులు సమర్పించారు



# ఇంటర్ అమ్మాయిలకు మంచి అవకాశం

ఇచ్చోడా, (ఆదిలాబాద్) మార్చ్ 16 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 65 కేజీబీవీ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు ఏప్రిల్ 15 వరకు (టి జి అర్ జె సి) సెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము రూ.200గా నిర్ణయించారు. ప్రవేశ పరీక్ష మే 3న నిర్వహించనున్నారు. ఇందులో ఎంపికైన వారికీ జేఈఈ, నీట్, క్లాట్, ఎప్సెట్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తారు.ం



# తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం!!

జన్నారం,మార్చ్ 16,(నిజం చెపుతాం న్యూస్)

పీసీఆర్ ఫౌండేషన్ స్థాపించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తలసేమియా బాధితుల కోసం సోమవారం జన్నారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సుమారు 50 మంది దాతల నుండి రక్తం సేకరించారు.పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్,కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్,పొనకల్ సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి,పొనకల్ ఉపసర్పంచ్ జలపతి,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,నాయకులు ఫజల్ ఖాన్,మున్వర్ అలీ ఖాన్,కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజన్న,రజాక్,బిజెపి నాయకులు గోలి చందు,సందవేణి పవన్,ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## కేదార్ నాథ్ కాటన్ మిల్లులో ఎన్.డి.ఆర్.ఎఫ్

# ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

మార్చి 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):...నిర్మల్ జిల్లాలోని కేదార్ నాథ్ కాటన్ పరిశ్రమలో అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన భద్రతా చర్యలు మరియు జాగ్రత్తలపై ఎన్.డి.ఆర్.ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) బృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పరిశ్రమలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కార్మికులు, సిబ్బంది తమను తాము ఎలా రక్షించుకోవాలి మరియు ప్రమాద తీవ్రతను ఎలా తగ్గించాలనే అంశాలపై ఎన్.డి.ఆర్.ఎఫ్ అధికారులు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ అవగాహన సదస్సులో ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఫ్యాక్టరీల డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ కుమారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. వి. నరసింహారెడ్డి మరియు కేదార్ నాథ్ కాటన్ కంపెనీ డైరెక్టర్ కృష్ణ సంతోష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందితో పాటు కేదార్ నాథ్ కాటన్ మిల్లుకు చెందిన నిర్మల్ యూనిట్ సిబ్బంది మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాదాల నివారణ పద్ధతులను తెలుసుకున్నారు.



# ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పన.





మార్చి 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):... బైంసా పట్టణంలోని జిపిఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాస్త్రవేత్త బి. తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజల్లో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన విద్యార్థులకు వివరించారు. సి.పి.సి.బి రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బయో-డిగ్రేడబుల్ (జీవ విచ్ఛిన్నం చెందే) సంచుల వివరాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ర్మల్, మార్చి 16:( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) :..పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్మల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన బాధితులతో ఆమె నేరుగా మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే బాధితులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్ట ప్రకారం త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు. పారదర్శకమైన విధానంతో బాధితులకు భరోసా కల్పించి, పోలీసు శాఖపై నమ్మకాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వివరించారు.



# కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్, మార్చి 16: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):.. జిల్లాలోని రైతులు కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచి ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఉ ద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఐదు రకాల కూరగాయల విత్తనాలు కలిగిన కిట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశంతో నాణ్యమైన విత్తన కిట్లను అందజేస్తున్నామని, వీటి ద్వారా అర ఎకరంలో సాగు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన దిగుబడి వస్తుందని, రైతులందరూ కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉ ద్యానవన శాఖ అధికారుల ద్వారా ఈ విత్తన కిట్లు పంపిణీ చేయబడతాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉ ద్యానవన శాఖ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## జిల్లా సంక్షేమ అధికారిని కలిసిన దివ్యాంగుల సంఘం నాయకులు



మార్చు 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా సంక్షేమ శాఖ రెగ్యులర్ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గాజుల వినూత్నను సోమవారం స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లారు. వినతిని స్వీకరించిన జిల్లా సంక్షేమ అధికారి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ రవికాంత్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, సత్యనారాయణ, రాజన్న, ఇసాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ పండగ ప్రార్థనలకై పూర్తి

# సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం





మార్చి 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):...రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల కోసం నిర్మల్ పట్టణంలోని ఈద్గా వద్ద మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అన్ని రకాల వసతులు కల్పిస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి స్పష్టం చేశారు సోమవారం ఈద్గా మైదానంలో జరుగుతున్న పనులను పలువురు కౌన్సిలర్లతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్న విధంగానే ఈసారి కూడా మున్సిపల్ శాఖ ముందస్తుగా ఏర్పాట్లు ప్రారంభించిందని తెలిపారు ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు సానిటేషన్ పనులు టెంట్లు సౌండ్ సిస్టమ్ మరియు నాణ్యమైన కార్పెట్లను అమర్చుతున్నట్లు వివరించారు ముస్లిం సోదరులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు జరుపుకోవాలన్నదే తమ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇమ్రానుల్లా ముజహిద్ రఫీ జకీ ఇర్ఫాన్ కత్తి నరేందర్ అడప పోశెట్టి గోపు గోపి మరియు మున్సిపల్ డిఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

### కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు

హుజూర్ నగర్ మార్చి 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీవో శ్రీనివాసులు మున్సిపల్ కౌన్సిలర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వార్డుల వారిగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల ను అర్హులకు పంపిణీ పై 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుబాటి కవిత బాబురావు మాట్లాడుతూఅర్హులైన నిరుపేదల అందరికీ ఇల్లులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరగా అధికారులుమున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చే విధంగా ఆర్డీవో శ్రీనివాసులు ఎమ్మార్వో కవిత మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసపేద ప్రజలందరికీ న్యాయం చేస్తామని అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేస్తామని లి14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావుకి హామీ ఇవ్వడం జరిగింది



# ఎమ్మెల్యే ఇంటిపై దాడి హేయమైన చర్య

### - నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యం వెంకన్న యాదవ్



నాగారం, మార్చ్ 16.నిజం చెపుతాం...తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంపై కోడిగుడ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యం వెంకన్న యాదవ్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంపై బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) నాయకులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దళిత ఎమ్మెల్యే కావడంతోనే బీజేవైఎం నాయకులు ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను రాజకీయంగా వక్రీకరించి వివాదం సృష్టించడం సిగ్గుచేటు అని అన్నారు.ఎమ్మెల్యే ఎవరినీ ఉద్దేశపూర్వకంగా అవమానించేలా మాట్లాడలేదని, కొంతమంది ఆయన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఎమ్మెల్యే నివాసంపై దాడి చేసిన బీజేవైఎం నాయకులు వెంటనే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ..



నాగారం, మార్చి 16. నిజం చెపుతాం...నాగారం గ్రామంలో పశువులలో గాలికుంటు (ఖీవీణ) వ్యాధి నివారణకు ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గ్రామ ఉప సర్పంచ్ వంగూరి అంజి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి రైతులకు గాలికుంటు వ్యాధి గురించి అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పికోర్నా వైరస్ కుటుంబానికి చెందిన ూ, ా, జ, ాూ1, ాూ2, ూ×ూ వంటి వైరస్ స్ట్రైన్ల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు.ముఖ్యంగా గిట్టలు ఉన్న జంతువుల్లో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. ఈ వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, త్రాగునీరు మరియు గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమించే అవకాశం ఉందన్నారు.ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు, గిట్టల మధ్య పుండ్లు, కుంటడం, మేత మేయకపోవడం, నోటి నుండి చొంగ కారడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడం, చిన్న వయస్సు పశువుల్లో మరణాలు సంభవించే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. అయితే సరైన చికిత్స అందిస్తే 10 నుండి 15 రోజుల్లో పశువులు కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు.పశు సంవర్ధక శాఖ అందిస్తున్న ఖీవీణ వ్యాక్సిన్‌ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి, మూడు నెలల పైబడిన ప్రతి పశువుకు తప్పనిసరిగా వేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 25 తెల్ల పశువులు, 45 నల్ల పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఎలుక కృష్ణ, ఆకారపు మధు, బందారపు ఉపేందర్, ఎలుక శ్రీధర్, రైతులు కన్నబోయిన సంపత్, కన్నబోయిన కొమురయ్య, చీమల వెంకన్న పాల్గొన్నారు. పశువైద్య శాఖ సిబ్బంది డాక్టర్ బత్తుల రవి, పసునూరు జి.వి.ఓ వై నాగరాజు, ఫణిగిరి ఎల్ఎస్ఏటి మురళి, దాసరి నవీన్ పాల్గొన్నారు.

## నాగారం మండల తహసీల్దార్‌గా దేవేందర్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



నాగారం,మార్చ్ 16.నిజం చెపుతాం...నాగారం మండల తహసీల్దార్‌గా దేవేందర్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు..బాధ్యతలు స్వీకరించిన అనంతరం దేవేందర్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందేలా కృషి చేస్తానన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా కార్యాలయానికి వచ్చి తెలియజేస్తే వాటిని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలను సమయానికి అందించేందుకు సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేస్తామని తెలిపారు.

## ఘనంగా ప్రీ- ప్రైమరీ తరగతి గది ప్రారంభోత్సవం



జగిత్యాల, మార్చి 16: (నిజం చెపుతాం).మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామంలో సోమవారం రోజున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ప్రీ ప్రైమరీ తరగతి గది ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీకట్ల లత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోయిల స్వప్న ప్రధానోపాధ్యాయులు లింగాల శంకరయ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల శంకరయ్య మాట్లాడుతూ మన గ్రామానికి ప్రీ ప్రైమరీ స్కూల్ ఈ విద్యా సంవత్సరం మంజూరు కావడం జరిగింది. ఈ ప్రీ ప్రైమరీ విభాగానికి ఇటీవల అన్ని రకాల ఫర్నిచర్ ఆట వస్తువులు బోధన సామాగ్రి ప్రభుత్వం సమకూర్చింది. ఇటీవల తరగతిగదికి రంగులు వేయడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ చీకట్ల లత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ ప్రజలను కోరారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## లకావత్ గిరిబాబు బాధిత కుటుంబాలను పరామర్శించారు



ఖమ్మం మార్చి 16(నిజం చెపుతాం)జూలూరుపాడు మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు. బేతాలపాడు గ్రామ పంచాయతీలోని పంతులుతండాలో ధరావత్ కమ్లి మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు.మరియు జూలూరుపాడు మండలం, బేతాలపాడు గ్రామ పంచాయతీలోని టాక్య తండాలో గుగులోత్ దేశ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బేతాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ సునీత మహేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ రెడ్డిబోయిన రాము, స్థానిక నాయకులు ధరవత్ రాంచందర్, బానోత్ బిక్కు, గుగులోత్ బిచ్చు మరియు తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి లో పరశురాం పరివార్

## రాజశేఖర్ కు బెస్ట్ సర్వీసు సొసైటీ అవార్డు



భద్రాచలం మార్చి 16(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పినపాక భూర్గంపాడు మండలం సారపాక కు చెందిన పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ కు బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డు రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ (బియస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ముత్తవరపు రాజశేఖర్ చేస్తున్నా సేవలకు గాను బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డును అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ గత ఫిబ్రవరి లో మేము చేస్తున్న సేవలకు గాను మొదటి అవార్డు హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు వారి నుండి సేవారత్న అవార్డు పొందాను, ఇప్పుడు రెండో అవార్డు బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ వారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది అని, ఎనిమిది సంవత్సరాలుగా మేము చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన బహుజన సాహిత్య అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తు లో ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేస్తాము అని, అందరికీ ఆదర్శంగా నిలుస్తాము అని తెలియజేశారు.

## ఎల్పిజి గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు

### టిఆర్ఎస్( డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



భద్రాచలం మార్చి16(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎల్పిజి గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించడం వల్ల హోటల్ యజమానులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నరాల సత్యనారాయణ తెలియజేశారు. చాలా కుటుంబాలు గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ నెలల తరబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం గుర్తించి వారికి ఎల్పిజి గ్యాస్ ను అందజేయవలసిందిగా కోరుతున్నాం.చాలాచోట్ల చిన్నచిన్న హోటల్స్ తో పాటు పెద్ద పెద్ద హోటల్స్ గ్యాస్ కొరత వల్ల యాజమాన్యాలు ఇబ్బంది పడుతూ ప్రయాణికులకు సరైనటువంటి ఆహారాన్ని అందజేయలేకపోతున్నాయి. కావున ఈ కృత్రిమ గ్యాస్ కొరత వల్ల ఆహారపు కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి కుటుంబాలు ఎల్పిజి గ్యాస్ బుక్ చేసుకుంటే ఒక్కరోజులోనే గ్యాస్ ను అందజేయాలని అదేవిధంగా హోటల్ యాజమాన్యాలకు కూడా గ్యాస్ కొరత లేకుండా చేయాలని టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

## విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి:టిపిటిఎఫ్

భద్రాచలం మార్చి 16(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాబోవు వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం టిపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ప్రాంతీయ జిల్లా కమిటీ సభ్యులసమావేశంలో బుటారి రాజుముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.ప్రభుత్వ విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించబడకపోవడం వలన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు మౌలిక వసతులు కరువై ఉపాధ్యాయుల అధ్యాపకుల నియామకాలు లేకపోవడంవల్లబలహీనపడుతున్నాయన్నారు.ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టును మంజూరు చేయాలని, ప్రతి ఆవాస ప్రాంతానికి ఒక ప్రాథమిక పాఠాలను ఏర్పాటు చేయాలని, మూతపడిన పాఠశాలలను తెరిపించాలని అన్నారు. నూతన పాఠశాలల ఏర్పాటు, భవన నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన కు సంబంధించిన ఖర్చులను సంక్షేమ పద్దు కింద చేర్చాలని, విద్యారంగ నిధులు వేరుగా ఉండాలని డిమాండ్ చేశారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో భాషా పండితుల వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల ను స్కూల్ అసిస్టెంట్ లుగా అప్గ్రేడ్ చేయడం, నూతన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు కొత్త పోస్టుల మంజూరు చేయడం లాంటి అవసరాలకు అనుగుణంగా గిరిజన సంక్షేమ శాఖ బడ్జెట్ ను రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల రూపొందించబడిన రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టును రెండు నెలలపాటు పబ్లిక్ డొమైన్ లో ఉంచి చర్చలకు అవకాశం కల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటి సత్తిబాబు, పాయం కృష్ణయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి లు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

**తొర్రూరు సిఐ గణేష్**




మహబూబాబాద్ తొర్రూరు మార్చ్ 16(నిజం చెప్పుతాం)సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, రోడ్డు భద్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు.మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా 5వ రోజు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావదన్నారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ నందన దేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై ఉపేందర్, నాంచారి మదూరు సర్పంచ్ బంగారు రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ హరి ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు,వలంటీర్లు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో గంజాయి స్వాధీనం -- ఇద్దరు యువకులు అరెస్ట్



మహబూబాబాద్,మార్చి,16:జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )మహబూబాబాద్ పట్టణ పరిధిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.మంగళి కాలనీ, పత్తిపాక ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి తాగుతున్న తాళ్ల అభిషేక్ (26), వృత్తి మెకానిక్, నివాసం మంగలి కాలనీ, మరియు నాయిని ఈశ్వర్ (21), వృత్తి స్టూడెంట్, నివాసం పత్తిపాకకు చెందిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి సుమారు రూ.50,000 విలువ చేసే 12 గ్రాముల గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. అలాగే ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# పోలీసుల చాకచక్యం... పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి యజమానికి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, మార్చి, 16(నిజం న్యూస్) మహబూబాబాద్ రూరల్ మండలంలోని వేమునూరు గ్రామానికి చెందిన ఏర్పుల రాజు ఈ నెల 7వ తేదీన తన సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సెయిర్ పోర్టల్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో ఎకాపీస్ రైటర్ వి. ఉమా సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేయగా, ఈరోజు రూరల్ ఎస్సై పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఏర్పుల రాజుకు తిరిగి అప్పగించారు.సెల్‌ఫోన్‌ను తిరిగి అందుకున్న ఏర్పుల రాజు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో ఫోన్ తిరిగి లభించడం పట్ల గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేశారు.



# మహబూబాబాద్‌లో 18న ఉద్యోగ మేళా



మహబూబాబాద్, మార్చి,16, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 18న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత తెలిపారు.(ఎన్ ఐ ఐ టి) సంస్థ ద్వారా ఐసీఐసీఐ బ్యాంక్‌లో సేల్స్ ఙ రిలేషన్షిప్ మేనేజ్‌మెంట్ (ఎస్ ఆర్ ఎం ) పోస్టుల భర్తీ కోసం ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఏదైనా విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండి 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫ్రెషర్స్ కూడా అర్హులేనని తెలిపారు.అభ్యర్థులకు మంచి కమ్యూనికేషన్ మరియు ఇంటర్ పర్సనల్ స్కిల్స్ ఉండాలని, సేల్స్ మరియు రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ రంగంలో పని చేయడానికి ఆసక్తి ఉండాలని పేర్కొన్నారు. ఇంజనీరింగ్, డిప్లొమా ఇంజనీర్, సీఏ, ఎంబీఏ అర్హతలు కలిగిన వారు ఈ పోస్టులకు అర్హులు కారని, విద్యలో గ్యాప్ లేకుండా ఉండాలని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం సుమారు ₹3.2 లక్షల వరకు (సీటీసీ ) ఉ ండనుందని తెలిపారు. ఎటువంటి అప్లికేషన్ ఫీజు లేదా ట్రైనింగ్ ఫీజు లేదని,(ఎన్ ఐ ఐ టి )ద్వారా 15 రోజుల రెసిడెన్షియల్ ట్రైనింగ్ అందించబడుతుందని చెప్పారు. ట్రైనింగ్ పూర్తి చేసిన అనంతరం ఐసీఐసీఐ బ్యాంకులో నేరుగా ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని వివరించారు.అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు ప్రతులతో ఈ నెల 18న ఉదయం 10.30 గంటలకు మహబూబాబాద్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కురవి రోడ్‌లో ఉన్న జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం (రూమ్ నెం.25, రెండవ అంతస్తు)లో నిర్వహించే జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి టి. రజిత సూచించారు.ం

# మహిళ బాధితురాలి ఇంటి వద్దనే ,స్పాట్ లో పోలీస్ ఎస్ఐఆర్ నమోదు.

**గార్ల పోలీస్ ఎస్ఐ, బి, సాయికుమార్ వెల్లడి.**

గార్ల, మార్చి 16, నిజం న్యూస్:- గార్ల అంబేద్కర్ నగర్ బజార్ కు చెందిన శ్రీమతి ఠాకూర్ మంజుల అనే మహిళ గార్ల పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేసి మార్చి 5వ తారీఖున సమయంలో గార్లలో తన మామ జయదేవ్ ఇంటిలో భర్త చనిపోయినప్పటి నుండి జీవనోపాధి రీత్యా స్థిరనివాసంగా ఉంటున్న శ్రీమతి ఠాకూర్ మంజులను తన బావ అయిన గార్లకు చెందిన ఠాకూర్ రవి నారాయణ ప్రసాద్ సింగ్ వ్యక్తి అక్కడికి వచ్చి మంజులను బయటకు పిలిచి తన తండ్రి గారైన జయదేవ్ ఇంట్లో ఉండవద్దని, ఈ ఇంట్లో ఉండడానికి వీలు లేదంటూ మహిళ అని చూడకుండా బూతులు తిడుతూ చంపుతానని, తెలియపరుస్తుండగా, గతంలో కూడా అనేకసార్లు బెదిరించాడని, వెంటనే ఫోన్ చేసి చెప్పగా ఆమె ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే బాధితురాలు ఇంటికి గార్ల ఎస్ఐబి సాయికుమార్ పోలీస్ సిబ్బందితో వెళ్లి మంజులతో, అక్కడున్న కుటుంబ సభ్యులతో చుట్టుపక్కల వారితో విచారణ చేసి అక్కడే బాధితురాలితో దరఖాస్తు తీసుకొని అక్కడే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధితురాలైన దరఖాస్తుదారులైన శ్రీమతి ఠాకూర్ మంజులకు సాక్షుల సమక్షంలో ఇచ్చినట్లు దారుల ఎస్సై బి, సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గార్ల మండలంలో భవిష్యత్తులో ఎలాంటి వారైనా మహిళా అని చూడకుండా ఇంటి మీద వచ్చి ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడిన ఎలాంటి విషయాలలో నైనా విచక్షణ రహితంగా పాల్పడిన అట్టివారిపై వెంటనే తగిన చట్టపరమైన చర్యలు వెంటనే ఉంటాయని, గార్ల ఎస్సై బి, సాయికుమార్ తెలిపారు.



# ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తుకు వేగంగా పరిష్కారం ఇవ్వాలి





**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

మహబూబాబాద్:జిల్లా ప్రతినిధి,మార్చి, 16,(నిజం న్యూస్ )ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ దరఖాస్తుకు సమాధానం ఇస్తూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత వంటి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. పరిష్కరించిన ఫైళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, మండల స్థాయి అధికారులకు ఆదేశించారు.సీనియర్ సిటిజన్లు, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, దివ్యాంగుల పెన్షన్, ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలని తెలిపారు.మండల ప్రధాన కార్యాలయాల నుండి గూగుల్ మీట్ ద్వారా ఇనుగుర్తి, గార్ల, డోర్నకల్, కేసముద్రం, చిన్నగూడూరు మండల తహసిల్దార్లతో భూ సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.దంతాలపల్లి మండలం తూర్పు తండ గ్రామానికి చెందిన గుగులోతు నాగమణి తన భూమిని గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినప్పటికీ ప్రస్తుతం కొత్త పాలకవర్గం మరొక చోట భవనం నిర్మిస్తున్నారని పేర్కొంటూ, హైకోర్టు తీర్పు వచ్చే వరకు ఆ భవనానికి నిధులు నిలిపివేయాలని కోరారు.డోర్నకల్ మండలంలోని యాదవ నగర్‌కు చెందిన బొల్లం విజయ తన పేరు మీద ఉన్న పట్టా భూమిని గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకుని తన స్థలాన్ని తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నెల్లికుదురు మండలం వెంకటాపూర్ శివారుకు చెందిన బుర్ర కర్ణాకర్ తాను దివ్యాంగుడినని వికలాంగుల స్కూటీ మంజూరు చేయాలని కోరగా, కురవి మండలానికి చెందిన నిమ్మల భిక్షం తన సర్వే నంబరులో ఉన్న భూమిని రోడ్డు భూమిగా చూపిస్తున్నారని, దానిని సరిచేసి వ్యవసాయ భూమిగా నమోదు చేసి పట్టా పాస్‌బుక్ ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మొత్తం 156 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి కీ శుభాకాంక్షలు తెలిపిన గన్నోజు శ్రీనివాసరి

వరంగల్ జనవరి 16 నిజం న్యూస్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాస చారి వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలిసి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# గార్ల రైల్వే స్టేషన్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి




**అసంపూర్తిగా ఉన్న రహదారి సౌకర్యానికి, శాశ్వత పరిష్కార మార్గంనకు రైల్వే అధికారుల హామీ.**

గార్ల, మార్చి 16, నిజం న్యూస్:-గార్ల, జీవంజి పల్లి తదితర గ్రామాలకు వెళ్లే రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద ఎప్పుడూ నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలకు రైల్వే ప్రయాణికులకు మరియు వాహనాలకు అనేక రకాలుగా ఇబ్బందుల ఉ ంటున్నందున ప్రజలు ప్రయాణికులు ఎన్నో సంవత్సరంలుగా ఇబ్బందులు పడుతున్న దృశ్య సామాజిక కార్యకర్తలు యువతచాలా సార్లు ఫిర్యాదులు చేయడం ఆందోళన కార్యక్రమాలతో, రైల్వే అధికారులు రోడ్ డ్రైనేజ్ మరియు మరమ్మతుల పనులు చేయాలని నిర్ణయించారు. రోడ్డు తాత్కాలికంగా మూసివేతమార్చి 18 నుండి ఒక పది రోజుల వరకు=ఖదీ-620ూా రహదారి తాత్కాలికంగా మూసివేసి పనులు ప్రారంభిస్తామని రైల్వే సంబంధిత అధికారులు తెలిపారు.ఆ సమయంలో ప్రజలు పాకలయేరు బుద్ధారం గ్రామాల వైపు ఉన్న ప్రత్యామ్నాయ ఇతర రోడ్స్ ఉ పయోగించుకోవాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.గార్ల మండల, గార్ల రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రహదారి సమస్యను గుర్తించి మరమ్మత్తు పనులు ప్రారంభించిన సంబంధిత రైల్వే అధికారులకు, లోకల్ ఎంపీలు, ఎమ్మెల్యే, వెంటనే విషయాన్ని గుర్తించిన విషయాన్ని తెలియపరచగానే పరిష్కార మార్గం చేస్తున్నందుకు గాను అభినందనలు సంబంధిత రైల్వే అధికారులకు తెలిపారు.గార్ల జీవంజి పల్లి మరియు అనేక గ్రామాలకు వెళ్లే రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి శాశ్వత పరిష్కారం అయితే రహదారి సౌకర్యం ప్రయాణికులకు మరియు తదితర గ్రామాలకు అనేక రకాలుగా సౌకర్య మార్గం ఏర్పడుతుంది.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన మేయర్ మహంకాళి స్వామి





రామగుండం మార్చి 16, (నిజం న్యూస్)రామగుండం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు,33వ డివిజన్ కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి-లింగమూర్తి అధ్యక్షతన,33వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో.. భాగంగా బూడిద స్వప్న ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి,మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి,భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా..మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ,ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో..పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం,పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో.. పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జనగణన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి..

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

### భవిష్యత్తు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం

### జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





రామగుండం మార్చి 16,( నిజం న్యూస్)జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా, తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని, సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ. అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ,జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి16 నుండి,18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రజల నివాస గృహాల వివరాలు,మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.

జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉ ందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం,ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా.. భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ సమస్యల పై మార్చి 17 న గనుల పై ధర్నాలను జయప్రదం చేయండి..

### ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను



రామగుండం మార్చి 16, (నిజం న్యూస్)సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆద్వర్యంలో మార్చి 17 న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు,డిపార్ట్మెంట్ లు, ఓసిపి లలో ధర్నాలు నిర్వహించి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాలు అధికారుల కు అందజేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం లో యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఏఐటియుసి కేంద్ర కమిటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు ఆర్జీ వన్ లో మార్చి 17 న గనులు,డిపార్ట్మెంట్ లలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని,కనుక కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు,వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి..



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### 4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు

రామగుండం మార్చి 16, (నిజం న్యూస్)మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు.2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల,100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు,70 శాతం సబ్సిడీ,30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు,7లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు,వ్యవసాయ పథకాలకు 21 నుంచి, 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని,శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), పట్టాదారు పాసు పుస్తకం(సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉ ండాలని)దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు.నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు మార్చి 24 లోగా.. తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ ఫ్ట్రజూం:ƒ/స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అవార్డు అందుకున్న రాయి పెల్లి యాకయ్య



మహబూబాబాద్ తొర్రూర్ మార్చ్ 16(నిజం చెప్పుతాం)తొర్రూరు మండలం హరిపీరాల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రాయి పెల్లి యాకయ్య భారత్ విద్యా రత్న ఉగాది జీవిత సాఫల్య పురస్కారం మరియు గురుబ్రహ్మ అవార్డును సోమవారం అందుకున్నారు.విద్యా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తూ ఎంతోమంది బడుగుల జీవితాలకు బాటలు వేస్తూ ఒకవైపు విద్యాభివృద్ధికి పాటుపడుతూ మరొకవైపు సామాజిక సేవలో తరిస్తూ మృదు స్వభావి, నిరహంకారిగా అందరికీ తలలో నాలుకగా వ్యవహరించి సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ సమాజంలో తనదైన ముద్ర వేసుకుని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన విద్యావేత్త రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, జ్యోతిరావు పూలే ఫెలోషిప్ అవార్డు గ్రహీత, సామాజిక ఉద్యమకారుడు, గాయకులు, రచయిత మోటివేట్ స్పీకర్ విద్యా రిసోర్స్ పర్సన్, తెలంగాణ ఉ ద్యమకారుడు ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయకర్తగా వ్యవహరిస్తూ బౌముక ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన విశిష్టమైన వ్యక్తి రాయిపెల్లి యాకయ్య తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికి చెందిన రాయిపెల్లి ఉప్పలమ్మ ఎల్లగౌడ్ ల ప్రథమ పుత్రుడు ప్రస్తుతం మరిపెడ మండలం జడ్పిహెచ్ఎస్ చిల్లం చర్ల పాఠశాలలో ఎస్ ఏ మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న యాకయ్య పాఠశాల అభివృద్ధి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న సేవలను గుర్తించి మదర్ థెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ మరియు గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుబ్రహ్మ మరియు గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నత పురస్కారమైన భారత విద్యారత్న అవార్డుతో విజయవాడలో అలంకార్ ఫంక్షన్ హాల్ జరిగిన ప్రత్యేక అవార్డు ప్రధాన ఉత్సవంలో యాకయ్యకు అవార్డు గ్రహీత మురళీకృష్ణ, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ నాగ స్వామి నాయక్, భూపతి మరియు మదర్ తెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కృష్ణమూర్తి ల చేతుల మీదుగా మెమొంటో, షీల్డ్, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయిపెల్లి యాకయ్య గత 25 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న విశిష్టమైన సేవలను గుర్తించి భారత విద్యారత్న పురస్కారం మరియు గురు బ్రహ్మ అవార్డుతో సత్కరించినట్లు తెలిపారు. యాకయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, దీంతో తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.భవిష్యత్తులో పేద పిల్లల విద్యా అభ్యున్నతికి పాఠశాల పురోగతికి పాటుపడతానని, అవార్డుతో సత్కరించిన ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాకయ్యను మిత్రులు గుర్రం వెంకన్న, కొయ్యడ కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి,చంద్రశేఖర్, ముత్తి లింగం, పూర్ణచందర్, మధుకర్ రెడ్డి, రఘు, శ్రీనివాస్ ,యాక మల్లయ్య, కుమార్, రమేష్, రవి,రాజు , రవీంద్ర కుమార్, వెంకన్న, లింగరాజు, సామ్సన్ సుధాకర్ ,శ్రీకాంత్ ,భాస్కర్, శ్రీనివాస్, విద్యార్థులు అభినందించారు.

# అన్ని మండలాలలో ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ ప్రోగ్రాం ని అమలు చేయాలి హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్



మహబూబాబాద్ తొర్రూరు మార్చి 16 (నిజం చెప్పుతాం)సోమవారంనాడు డివిజన్ స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి ఈరోజు స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ కు ఆర్ ఐ నజీమ్ కు హ్యూమన్ రైట్స్ వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ. మండలంలో ప్రతి గ్రామాలలో ప్రతినెల చివరి రోజు సివిల్ రైట్స్ ప్రోగ్రామ్ని అమలు చేయాలని చెప్పారు. ఎందుకంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలు ప్రజలు వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారం చేయాలని వారికి తెలియజేయడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ కష్టంగా అమలు చేస్తామని వారి కష్టసుఖాలను వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి మహేష్. డివిజన్ కమిటీ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దాడిని ఆపలేని మోడీ వైఖరి నశించాలి



### గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరను వెంటనే తగ్గించాలి బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి

### సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు

మహబూబాబాద్ తొర్రూర్ మార్చ్ 16(నిజం చెప్పుతాం)ఈ రోజు తొర్రూర్ మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై పెరిగిన గ్యాస్ మరియు నిత్యవసర వస్తువు ధరలను తగ్గించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్భందించడ, ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నా భారత ప్రధాని నరేంద్రమోడీ ఆమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో ఆమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం ఆమెరికాకు దాసోహమై దేశ స్వారభౌమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్ మరియు పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం చూపెట్టి ఇప్పుడు ఒకసారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యబట్టారు ఇది పూర్తిగా ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి, మల్లయ్య,చంద్రయ్య, కత్తుల కుమారస్వామి, పసుల యాకయ్య, కాసాని దూడేయ్య, మంగళపెల్లి యాకయ్య,చీమల పూరషోత్తం, పనికిర కుమారు, చిట్ల యాకన్నా, కొండా యాకన్నా, నగరబోయిన మహేందర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య



ప్రజావాణి కార్యక్రమంలో.. పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన పెద్దపల్లి ఆర్డీవో

రామగుండం మార్చి 16,( నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ..పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి. ప్రకాష్ కలిసి, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు.అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు.ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్ను లు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బ్రింద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపు ప్రారంభం

గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరివేలేరు మార్చి 16(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా ఈరోజు వేలేరు మండలలోని ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వేలేరు మండల కేంద్రంలో స్పెషాలిటీ వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఈ వైద్య శిబిరం ను ప్రారంభించిన మీ బిల్లా యాదగిరి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ మరియు అదనపు డి ఎం హెచ్ ఓ ప్రతిప్ సర్పంచులు అశోక్,మనోజ్, ప్రారంభించినారు. ఈ సందర్భంగా వేలేరు సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని మారుమూల గ్రామాలలో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వలన పేద మధ్య తరగతి ప్రజలకు చాలా ఉ పయోగపడుతుందని ఇలాంటి సేవలు ఇంకా విస్తరింప చేయాలని కోరడం జరిగింది వేలేరు గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన జిల్లా డిఎంహెచ్ఓ గారికి మరియు అదనపు డిఎంహెచ్ఓ గారికి స్థానిక మెడికల్ ఆఫీసర్ నవీన్ కి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకర్ ,ఉ పసర్పంచ్ రమేష్ ,జీపీ కార్యదర్శి రవికుమార్ , ప్రముఖ డాక్టర్స్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

# ఘనంగా గణపతి పూజ మహోత్సవం



మహబూబాబాద్ తొర్రూరు మార్చ్ 16(నిజం చెప్పుతాం)మువ్వా డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అకాడమీలో గణపతి పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ శాస్త్రీయ నృత్యాలు పేరిణి, కూచిపూడి నేర్చుకున్న చిన్నారి అకాడమీ నాట్యాచార్యుడు పేరిణి రాజేందర్ శిష్య బృందంతో గణనాథుని పూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన వేద పండితులు శ్రీనివాస శర్మ పూజ నిర్వహించి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ వీరిని రాజేందర్ మాట్లాడుతూమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన చిన్నారులు 8 నెలల పాటు నృత్యం నేర్చుకున్నారని అన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వచ్ఛతకు పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం

**పవిత్ర ఈద్-ఉల్-ఫితర్ కొరకు ఈద్గాల వద్ద ఏర్పాట్లు.**

**పచ్చి గడ్డి విత్తనాలు అందించాలి.**

మహాదేవపూర్: భూపాలపల్లి, మార్చ్ 16 (నిజం న్యూస్) గ్రామ స్వచ్ఛతకు పంచాయితీ పరిశుద్య కార్మికులు ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరమని అన్నారు మహాదేవపూర్ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్. సోమవారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, పంచాయతీ కార్మిక సిబ్బంది కి ఆరోగ్య పరీక్షల కొరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, కార్మికుల కు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో శుభ్రత కొరకు పగలంతా, డ్రైనేజ్ లు శుభ్రపరచడంతోపాటు, తడి చెత్త మరియు పొడి చెత్త లను, తీసివేయడం అలాగే రోడ్లను శుభ్రపరచడం లాంటి పనులు, చేపట్టడం జరుగుతుంది, కార్మికులు ఆరోగ్యంగా ఉండడంతోనే గ్రామంలోని పారిశుద్ధ్య పనులు చేపట్టగలుగుతారు, కార్మికుల ఆరోగ్య పరిస్థితి, పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో, వారు ఆరోగ్యంగా ఉ ండుటకు, కార్మికుల్లో ఎవరైనా అనారోగ్యానికి గురై ఉ ండడంతో వారికి ప్రభుత్వం, వైద్య సదుపాయాలు అందించే దిశగా వెళ్ళుటకు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై దృష్టి సాధించిన ప్రభుత్వం, పనులు చేపట్టే ముందు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించడం జరుగుతుందని అన్నారు సర్పంచ్ హసీనా అక్బర్, గ్రామ పంచాయతీలోని సుమారు 30 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ, వార్డ్ సభ్యులు, స్వామి నయ్యుమ్, అస్రార్, మొహమ్మద్ బిన్ అలీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హేమలత ఆశా వర్కర్ శైలజ తో పాటు పంచాయతీ కార్యదర్శి కల్పన, సిబ్బంది ఉన్నారు.

**పవిత్ర ఈద్-ఉల్-ఫితర్ కొరకు ఈద్గాల వద్ద ఏర్పాట్లు.**

పవిత్ర రంజాన్ మాసం సమీపిస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని ఈద్గాల వద్ద, ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కొరకు గ్రామ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ ఆదేశాలతో, ఈద్గాల పరిశుభ్రత ఏర్పాట్లను ప్రారంభించడం జరిగింది. సోమవారం రోజు మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, సర్పంచ్ ఆదేశాలతో, మండల కేంద్రంలోని జామి మస్జిద్ ఈద్గా వద్ద, డోజర్ సహాయంతో, లెవలింగ్ చేయడం జరిగింది, ఇదిగో వద్ద పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలు ఈ దుల్ ఫితర్ నమాజ్, కొరకు హాజరవుతారని వారికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు, స్థలాన్ని నమాజ్ చేయుటకు ఇబ్బందులు కలగకుండా స్థలాన్ని పూర్తిగా లెవలింగ్, తో పాటు చెట్లు, చెత్త చెదారం లేకుండా శుభ్రపరచడం జరిగింది.

**పచ్చి గడ్డి విత్తనాలు అందించాలి.**

మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఎనిమిదవ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువులకు వైద్య








శాఖ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమం వైద్య అధికారి రాజబాబు పర్యవేక్షణలో సుమారు 116 పశువులకు టీకాలను అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి సర్పంచ్ వేల్పుల సరిత, హాజరై పశువుల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం తో పాటు పశువులకు చికిత్స సౌకర్యాలు అలాగే కృతిమ గర్భధారణ లాంటి సేవలను అందించాలని, అలాగే పశు వులు ఉన్న రైతులకు పచ్చి గడ్డి విత్తనాలు అందించాలని, పశు వైద్య అధికారికి సూచించారు సర్పంచ్ సరిత. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతి లక్ష్మణ్ సంతోష్ ముదసిర్, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, రైతులు సమ్మయ్య బానేష్, ఓదేలు, ఉన్నారు.

# గ్యాస్ సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల మార్చ్ 16, (నిజం చెపుతాం)అధిక ధరలకు విక్రయిస్తే డీలర్ షిప్పులు రద్దు చేయిస్తా తప్పు చేసినట్లు తేలితే చట్టపరమైన చర్యలతో జైలుకు పంపిస్తాసిలిండర్ బ్లాక్ మార్కెటింగ్ పై ప్రజలు ఆధారాలు ఇవ్వాలి వంట గ్యాస్ సిలిండర్లను ఎవరైనా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమాలకు పాల్పడిన డీలర్ల డీలర్ షిప్పులను రద్దు చేయిస్తామని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఆధారాలు ఉంటే వాటిని తనకు పంపాలని కోరారు. ఇరాన్-ఇజ్రాయిల్-అమెరికా యుద్ధ నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడిందని ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో సోమవారం ఆయన వంట గ్యాస్ సిలిండర్ల కొరతపై జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వంట గ్యాస్ సిలిండర్లకు కొరత అంటూ ఏమీ లేదని, సిలిండర్లను బుక్ చేసిన వారందరికీ వాటిని సరఫరా చేస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు చెప్పారు. కాగా



మున్ముందు సిలిండర్లు దొరకడం కష్టమౌతుందన్న ప్రచారం ప్రజలు కూడా సిలిండర్లను బ్లాక్ లో కొనుగోలు చేసినట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ కు సంబంధించిన ఆధారాలు తనకు నేరుగా పంపాలని, వాటిని తాను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు తీసుకొనేలా చూస్తానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల స్థాయిలో ఉండే రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయిస్ అధికారులు వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

# ఢిల్లీ బోల్ ధర్నా'లో పాల్గొనేందుకు తరలిన యూత్ కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల మార్చ్ 16 (నిజం చెపుతాం)ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగనున్న 'బోల్ ధర్నా'లో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. జిల్లా అధ్యక్షుడు అవేజ్ నేతృత్వంలో జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు గోదాకృష్ణ, నీలకంఠం, గణేశ్ తదితరులు ఈ నిరసనలో పాల్గొననున్నారు. జాతీయ అధ్యక్షుడు ఉదయభాను, రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.




# ఫుట్పాత్ ఆక్రమణలపై కలెక్టర్ కు ఫిర్యాదు

జడ్చర్ల మార్చ్ 16, (నిజం చెపుతాం)జడ్చర్ల పట్టణంలో ఫుట్పాత్లు ఆక్రమణలకు గురికావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,అక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాది కొంగలి శ్రీకాంత్ కలెక్టర్ను కోరారు. సోమవారం ప్రజావాణిలో ఆయన వినతిపత్రం అందజేశారు. కొత్త బస్టాండ్ నుంచి కల్వకుర్తి రోడ్డు వరకు వ్యాపారులు ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, దీంతో పాదచారులు రోడ్డుపై నడవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.



# మొబైల్ న్యాయసేవ వ్యాన్ ద్వారా ప్రజలకు న్యాయసేవలు




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 16 (నిజం చెపుతాం)మారుమూల ప్రాంతాలకు గ్రామగ్రామానికి న్యాయసేవ విస్తరించాలనే ఉ దేశ్యంతో తెలంగాణ న్యాయసేవ అధికార సంస్థ రెండు మొబైల్ వ్యాన్ లను తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ శ్యామ్ కోసి గార్లు ప్రారంభించినట్లు వనపర్తి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చేర్మెన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం. ఆర్. సునీత మరియు వనపర్తి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని తెలిపారు. ఈ మొబైల్ వ్యాన్లు ఇకనుండి లోకదాలత్ పైన గ్రామాగ్రామానికి వెళ్లి ప్రజలకు చట్టాలపైన అవగాహన మరియు న్యాయసేవాధికారాసంస్థలు ఎలాపనిచేస్తాయో, న్యాయ సేవా అధికార సంస్థ ప్యానెల్ న్యాయ




వాదులు పారా లీగల్ వాలంటీర్స్ ఈ మొబైల్ వ్యాన్ ద్వారా ప్రజల వద్దకే వెళ్లి ఉచిత న్యాయసేవలు, ఎలా అందజేయడం జరుగుతుందో ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ మొబైల్ వ్యాన్ లొ వీడియోస్ చూడడానికి ఎల్ఈడి టీవీ, అక్కడినుండే వీడియో కన్ఫరెన్స్ వంటి సదుపాయాలు ఉంటాయని ఈ మొబైల్ న్యాయసేవ వ్యాన్ ద్వారా ప్రజలకు న్యాయసేవలు మరింత దగ్గర్వుతుందని ప్రజలకు ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ప్రజలకు న్యాయసేవ మరింత దగ్గర్వుతుందని జిల్లా న్యాయసేవ చేర్మెన్ మరియు సెక్రటరీ లు తెలిపారు. ఈ మొబైల్ న్యాయ సేవా వ్యాన్ గ్రామ గ్రామానికి వెళ్లి న్యాయ సేవల గురించి వివరిస్తుంది కావున ప్రతి ఒక్క ప్రజానీకం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎప్ స్టీన్ ఫైల్స్‌తో లింక్.. రూ.10 కోట్లకు పరువునష్టం దావా వేసిన కేంద్రమంత్రి కూతురు

సంచలనం సృష్టించిన ఎప్ స్టీన్ ఫైల్స్‌లో తన ప్రస్తావన కూడా ఉ న్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండటంతో కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి కుమార్తె రూ. 10 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, తనపై ఆన్‌లైన్ సోషల్ ప్లాట్‌ఫామ్‌ల్లో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై పరువు నష్టం దావా వేశానని ఆమె వెల్లడించారు. ఎప్ స్టీన్ ఫైల్స్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. గత నెల 22వ తేదీ నుంచి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తనను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆయా సోషల్ మీడియా ఖాతాలపై శాశ్వత నిషేధం విధించాలని ఆమె కోరారు. తనపై నిరాధార ఆరోపణలతో ఉన్న కంటెంట్‌ను తొలగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కాగా, పరువు నష్టం దావా కేసు రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# చట్టసభల్లో కూడా మహిళలు రాణించాలి








**నాబార్డ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం..**

**మహబూబ్ నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి**

**చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ హాజీరా బేగం**

**రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 16 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డ్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మంజుల అధ్యక్షతన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్ నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ, పారిశ్రామిక, వ్యాపార,ఉద్యోగ, అన్ని రంగాలలో రాణిస్తూ మెరుగైన ప్రతిభ కనబరుస్తున్నారని వారిని కొనియాడుతూ చట్టసభలలో కూడా మహిళలు రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ హాజీరా బేగం మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తూ ఉద్యమిత్వ లక్షణాలను కలిగి ఉండి స్వయం సమృద్ధిని సాధించి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరడం జరిగింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఈ సృష్టిలో సాధించ లేనిది ఏదీ లేదని దేనినైనా సాధించే శక్తి మరియు సామర్థ్యాలు మహిళల సొంతమని, మహిళలు శక్తి స్వరూపిణి అని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారు అక్కడ దేవతలు కొలువై ఉ ంటారని తెలియజేస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవభావంతో ఉండాలని వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. వక్తల ప్రసంగం అనంతరం సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలు చిన్నమ్మ తామస్, హాజీరా బేగం,ఐసిడిఎస్ సుధా, గ్రామ మహిళా సర్పంచ్ మంజుల మహిళా రైతులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ,20 మంది గ్రామ మహిళా సంఘం సభ్యులకు నాబార్డ్ అధికారులు శాలువా కప్పి సన్మానించారు మరియు వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, నా బర్డ్ మహబూబ్నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి, సిడిపిఓ హాజీరా బేగం, ఐసిడిఎస్ సుధా, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బండరావిపాకుల ముంపు గ్రామ సమస్యల గురించి కలెక్టర్ కు వినతి

**బండరావిపాకుల గ్రామం ముంపు బాధితులు**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 16 (నిజం చెపుతాం)నేడు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ కి బండరావి పాకుల గ్రామ ముంపు సమస్యల గురించి కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బండరావిపాకుల ఏదుల రిజర్వాయర్ ముంపునకు గురైంది. 2019 సంవత్సరంలో ఆర్ఎన్ఆర్ సెంటర్ ఏర్పాటుచేసి 520 మాత్రమే ప్లాట్లు పంచినారు. కానీ వాస్తవానికి 987 ప్లాట్లు రావాల్సి ఉన్నాయి మిగిలిన 460 ప్లాట్ల కోసం గత మూడు సంవత్సరాలకు నాగపూర్ మరియు శానాయిపల్లి శివారులలో 42 ఎకరాల భూమి పిఎన్ మరియు పిడి కూడా వేశారు. అవార్డు ఎంక్వయిరీ చెయ్యలేదు. అందుకు వెంటనే 42 ఎకరాల భూమిని సేకరించి 467 పాట్లను ఇప్పించండి. అదేవిధంగా మా గ్రామంలో ఖాళీ స్థలాల డబ్బులు గత రెండు సంవత్సరాల అవార్డు పూర్తి చేశారు. కానీ ఇంతవరకు రైతులకు డబ్బులు ఇవ్వలేదు కావున వాటిని వెంటనే ఇవ్వగలరు. ఎస్ ఈ ఎస్ సర్వేలో అన్ని అర్హతలు ఉన్నా కూడా కొంతమందికి ఫ్యామిలీ ప్యాకేజీ రాలేదు వారికి ఫ్యామిలీ ప్యాకేజీ ఇవ్వగలరు. 18 సంవత్సరాల దాటిన యువతకు పెంచిన కట్ ఆఫ్ డేట్ ప్రకారం మళ్ళీ సర్వే నిర్వహించగలరు. మరియు ఎస్ ఈ ఎస్ సర్వేలో మిస్సయిన వారికి మళ్లీ సర్వే నిర్వహించగలరు కొంతమందికి ఇంకా ఇంటి నిర్మాణం డబ్బులు రాలేదు వారికి వెంటనే డబ్బులు ఇప్పించగలరు. మిద్దె శ్రీరాములు, సురేందర్ గౌడ్, రాముడు, శివ, లక్ష్మణ్, చిన్న రాములు, బంగారయ్య, మిద్దె నరసింహ,మిద్దె రవి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులను

# కండిషన్ గిఫ్ట్ డిడి,యే చేయాలి..





**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి**

**సోమవారం ప్రజావాణిలో 07 ఫిర్యాదుల స్వీకరణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 16 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 07 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. తరచూ వృద్యాపంలో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఫిర్యాదులు వస్తున్నందున తల్లిదండ్రులు తమ ఆస్తులను పిల్లలకు ఇవ్వాలనుకుంటే సాధారణ గిఫ్ట్ డీడ్ కంటే కండిషన్ గిఫ్ట్ డీడ్ ద్వారా ఇవ్వడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ డీడీ లో తల్లిదండ్రులను చూసుకోవడం వంటి షరతులు నమోదు చేయవచ్చు. భవిష్యత్తులో వృద్ధాప్యంలో వివాదాలు రాకుండా ఉండేందుకు దీనిని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చట్టబద్ధంగా నమోదు చేయించడం అవసరమని ఎస్పీ తెలిపారు.ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో 02 – భూతగాదాల ఫిర్యాదులు,05 –ఇతర ఫిర్యాదులు వున్నాయి.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

# సహకారం తో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

ఆత్మకూర్(ఎం) మార్చ్ 16(నిజం చెపుతాం)ఆత్మకూరు మండలం పల్లెర్ల మధిర సిద్దాపురం గ్రామంలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన 17 లక్షల విలువగల సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రజా ప్రభుత్వం లో గ్రామాన్ని ఆదర్శ గ్రామశీ గా తీర్చిదిద్దుటకు ప్రజలందరూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కనుకుంట్ల సరయ్య మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం నాయకులు వస్తుపుల ఎల్లయ్య లోడి నరేష్ గండు రాములు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన వడాయిగూడెం సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్

**- సర్వే నంబర్ 518 గల భూములకు సంబంధించిన సమస్యలపై వినతి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మార్చి 16(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని వడాయిగూడెం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ సోమవారం రోజు హైదరాబాద్‌లో శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని సర్వే నంబర్ 518 భూములకు సంబంధించిన వివాదాలపై ఆయనకు వినతి పత్రం సమర్పించారు.సర్వే నంబర్ 518లో కేవలం 20 ఎకరాల భూదాన్ భూమి ఉంటే,మొత్తం 467 ఎకరాలను నిషిద్ధ జాబితాలో పెట్టడం వల్ల రైతులు,సామాన్యులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి వివరించారు. జనావాసాలు ఉన్న ప్రాంతాలను కూడా బ్లాక్ చేయడం వల్ల ఇండ్ల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని,దీనిపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సర్పంచ్ వివరించిన సమస్యను సావధానంగా విన్న తీన్మార్ మల్లన్న గారు స్పందిస్తూ.. భూభారతి లోపాలు మరియు రెవెన్యూ అధికారుల పొరపాట్ల వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడటం అన్యాయమని,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుక్కల దుర్గయ్య యాదవ్,ఉమ రమేష్,కోట దీప,కోట సుధాకర్,కోట సుధావాణి,గ్రామ నాయకులు బబ్బూరి సాగర్ గౌడ్,రాసాల రాజు యాదవ్,బొజ్జ సాంబేష్,నీల మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ హాల్,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ ను వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు





**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 16 (నిజం చెపుతాం)సోమవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాటిని వెంటనే వినియోగంలోకి తెచ్చే దిశగా సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన టౌన్ హాల్ లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిధులు ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై సంబంధిత పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ హాల్లో పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్ సామాగ్రి సమకూర్చడం, సౌండ్ ప్రూఫ్ చేయించడం వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే నెల రోజుల లోపు వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో టౌన్ హాల్ నిర్మాణం కోసం రూ. 3.75 కోట్లు మంజూరు అయ్యాయని, అందులో పూర్తయిన పనులు మినహా మిగతా నిధులతో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ సముదాయాన్ని కూడా ఏప్రిల్ ఒకటో తేదీ లోపు వినియోగంలోకి తెచ్చేదిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆదిశగా వెంటనే దుకాణాలను వ్యాపారులకు కేటాయించేందుకు లక్కీ డ్రా ప్రక్రియ ద్వారా ముందుకు వెళ్లాలన్నారు. దుకాణాలను పొందేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటనలు ఇచ్చి తెలియజేయాలన్నారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ తరలింపు కోసం నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కావాల్సిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని సూచించారు.వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# యాదాద్రి శివాలయంలో ఘనంగా ఉత్సవ సేవలు

యాదగిరిగుట్ట,మార్చి16(నిజంచెపుతాం)యాదాద్రి కొండపై ఉన్న అనుబంధ దేవాలయం శివాలయంలో శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం పార్వతీ దేవిని కొలుస్తూ ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అర్చకులు కుంకుమార్చన నిర్వహించారు.ఉదయం నుంచి శివునికి అభిషేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళహారతులు సమర్పించి స్వామివారిని భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భక్తులు



పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా వినియోగదారుల

# చైతన్య సదస్సు

**తెలంగాణ అధ్యక్షులు క్యాట్కో శ్రీ.శంకర్ లాల్ చౌరసియా**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 16 (నిజం చెపుతాం)యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా,ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో ఘనంగా వినియోగదారుల చైతన్య సదస్సు అంశము"సురక్షితమైన ఉత్పత్తులు, నమ్మకమైన వినియోగదారులు" "సేఫ్ ప్రొడక్ట్స్ కాన్ఫిడెంట్ కన్స్యూమర్స్ ,ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా 16 మార్చి 2026 లా కళాశాల సెమినార్ హాల్ నందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవనీయులు శ్రీమతి జస్టిస్ డాక్టర్. రాధా రాణి ప్రెసిడెంట్ తెలంగాణ స్టేట్ కన్స్యూమర్ డిస్పుట్ రెడ్ రస్సెల్ కమిషన్, గౌరవ అతిథులు ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ .వెంకటేశ్వర్లు డీన్. ఫ్యాకల్టీ ఆఫ్ లా. ఉస్మానియా యూనివర్సిటీ,ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. రాంప్రసాద్ గారు ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా, ఓయూ సంతోష్ రంగారావు సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ ఇన్స్పెక్షన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శ్రీ .వేముల గౌరీ శంకర్రావు,తెలంగాణ అధ్యక్షులు క్యాట్కో శ్రీ. శంకర్ లాల్ చౌరసియా చైర్మన్ క్యాట్కో ఈల. వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మీడియా కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తదితర సభ్యులు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య క్యాట్కో కార్యవర్గ సభ్యులు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు వివిధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొనడం జరిగినది, వినియోగదారుల చైతన్య కార్యక్రమాలను కన్స్యూమర్ టీవీలో వీక్షించవచ్చు, ఈ కార్యక్రమం నిర్వహణ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా ఉస్మానియా యూనివర్సిటీ మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సంయుక్తంగా నిర్వహించినట్లు శంకర్ లాల్ చౌరస్య తెలియపరచడం జరిగినది,









## ఆలేరు మండలంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం క్రీడా ఎంపిక పోటీలు

**- నేడు 17న మండల స్థాయి సెలెక్షన్స్**



ఆలేరు మార్చి 16 (నిజం చెపుతాం)ఆలేరు మండలంలో నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు నేడు ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆలేరు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి తెలిపారు.క్రీడలపై ఆసక్తి మరియు ప్రతిభ కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ పోటీలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన ప్రస్తుతం మూడో తరగతి (2025--26 విద్యా సంవత్సరం) పూర్తి చేయబోతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో బాలికలకు 80 సీట్లు,బాలురకు 80 సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.మండల స్థాయిలో నిర్వహించే ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని చెప్పారు.ఎంపికల ప్రక్రియలో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,800 మీటర్ల పరుగుపందెం,6ఐ10 మీటర్ల షటిల్ రన్,మెడిసిన్ బాల్ పుట్,వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, హైట్,వెయిట్ వంటి వివిధ బ్యాటరీ టెస్టుల ఆధారంగా అభ్యర్థుల ప్రతిభను పరీక్షించి ఎంపికలు నిర్వహించనున్నారు.పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆలేరు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసుధన్ (మొబైల్: 9000989671) ను సంప్రదించాలని విద్యాశాఖ అధికారులు కోరారు.క్రీడా రంగంలో ముందుకు రావాలనుకునే గ్రామీణ విద్యార్థులకు ఇది మంచి అవకాశమని తెలిపారు.

# నర్సరీ ని పరిశీలించిన ఎంపీడీఓ

వలిగొండ మార్చి 16 (నిజం చెపుతాం) వలిగొండ పట్టణ కేంద్రంలోని నర్సరీని సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి సందర్శించి అక్కడ జరుగుతున్న మొక్కల పెంపకం పనులను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వేప మొక్కలు, రేగి మొక్కల పెంపకంపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో చేపట్టనున్న వృక్షారోపణ కార్యక్రమాలకు అవసరమైన మొక్కలను సమయానికి సిద్ధం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వేసవి కాలం ఇప్పటికే ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున నర్సరీలో ఉన్న మొక్కలకు తగిన నీరు అందిస్తూ ప్రత్యేక శ్రద్ధతో సంరక్షణ చేయాలని ఎంపీడీఓ తెలిపారు. మొక్కలు ఎండకు గురికాకుండా అవసరమైన నీడ ఏర్పాట్లు చేయడంతో పాటు సకాలంలో నీరు పట్టాలని సూచించారు. నర్సరీలో పెంచుతున్న ప్రతి మొక్క ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా భవిష్యత్తులో చేపట్టే వృక్షారోపణ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే నర్సరీలో పెంచుతున్న వేప మొక్కలు, రేగి మొక్కలను గ్రామంలోని ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన సూచించారు. దీని ద్వారా గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ సర్పంచ్ వెంకటపాపిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కేజీబీవీ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:మార్చి 16(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని టి.ఎస్.యూ.టి.ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన చేసి జిల్లా కలెక్టర్ కు టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య మెతుకు సైదులు,కేజీబీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటాలలో భాగంగా సోమవారం రోజు కేజీబీవీ,యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని,మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని,కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ,నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20 తారీకు లోపు ప్రభుత్వం స్పందించినట్లయితే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకటాచారి,కేజీబీవీ జిల్లా కన్వీనర్ కే కవిత, యు.ఆర్.ఎస్ నాయకులు యాకయ్య, ఎస్.ఎస్.ఏ నాయకులు నాగార్జున,పాండు,స్వామి,టీఎస్ యుటిఎఫ్ నాయకులు సుదర్శన్ ెంఢ్డి, ఢి. ఎెంకట్న్న, డి.రవి,అంజయ్య,ఎల్లయ్య,సోమయ్య,వెంకటేష్,నరసింహ,వివిధ విభాగాల ఉపాధ్యాయులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



**- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కళాశాల ఏర్పాటు కోసం తీర్మానం చేయాలి**

**- డిగ్రీ కళాశాల నిధులు కేటాయించాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జి.శ్రీనివాస్, మార్చి 16(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు.సోమవారం రోజున భువనగిరి జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాందేవ్ బాబా హాజరై భువనగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ప్రజా సంఘాలందరినీ కలుపుకొని బలమైన పోరాటాలు నిర్వహించాలని,పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని పోరాటాల ద్వారానే డిగ్రీ కళాశాల సాధ్యమవుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ మాట్లాడుతూ... భువనగిరి జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న కనీసం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని,భువనగిరికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి జన్మించిన గడ్డ,తెలంగాణ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభకు కేంద్రమైన గడ్డ భువనగిరి,జిల్లా ఏర్పడినప్పుడు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసింది నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోని స్వయానా రేవంత్ రెడ్డి భువనగిరి ప్రచారంకి వచ్చినప్పుడు భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చే రెండు సంవత్సరాలు గడుస్తున్నా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తా ఉన్నారు,ప్రభుత్వ విద్యారంగాన్ని బలవపేతం చేస్తామని పాలక ప్రభుత్వాలు ప్రైవేటు విద్యా సంవత్సరం ప్రోత్సహించడం సిగ్గుచేటని,ప్రైవేటు విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ రాక చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8500 కోట్లు బకాయిలు పెండింగ్లో ఉ న్నాయిఅసెంబ్లీ సమావేశంలో భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తీర్మానం చేయాలి దాంతోపాటు డిగ్రీ కళాశాల కోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తానము, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని అన్నారు,ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ ,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్ నాయక్,నాయకులు భాస్కర్ నాయక్,అమిత్ పాషా,సుందరయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం




ఆలేరు మార్చి 16 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం అగ్నిప్రమాదాలపై ప్రదర్శన పూర్వక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రమాదాలను నివారించే విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతాయని తెలిపారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే భద్రతా నియమాలను పాటించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్లు,విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించాలని, ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా ధైర్యంగా స్పందించడం చాలా అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్,సిబ్బంది మల్లికార్జున్,హరీష్ రెడ్డి, కరుణాకర్,శ్రీనివాస్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి గూడెంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

ఆలేరు మార్చి 16 (నిజం చెపుతాం)ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మార్చి 30వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్లో నిర్వహించనున్న నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోగారం మురళి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ఇందిరా పార్క్లో జరిగే నిరాహార దీక్షకు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి,ఆలేరు మండల అధ్యక్షులు ముద్దేపాక కృష్ణ, ముద్దేపాక శ్రీను, ముద్దేపాక రత్నాకర్, ముద్దేపాక నరసయ్య, మద్యపాక లక్ష్మయ్య, సంఘీ ఆంజనేయులు,గజ్జల శేఖర్,ముద్దేపాక శేఖర్,అలవాల శాంతి కుమార్,గ్యార సంపత్,ముద్దేపాక వరప్రసాద్,ఆమడాల ప్రవీణ్, ముద్దేపాక సురేష్, గ్యార సురేష్, సంఘీ అనిల్,ముదిపాక భాస్కర్,ముద్దేపాక లింగయ్య,సంఘీ సుశీల,సంఘీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కొలనుపాక గ్రామ పంచాయతీ కార్యాలయాన్నీ అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- మార్చి 31లోపు ఇంటి పన్ను 100% వసూలు చేయాలని అధికారులకు ఆదేశం.**



ఆలేరు మార్చి 16 (నిజం చెపుతాం)ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ,రికార్డుల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు.సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన ఆయన గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు అత్యంత ముఖ్యమని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మార్చి 31వ తేదీ లోపు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గడువులోపు పన్ను వసూలు పూర్తికాకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే ఆదాయ వనరులు పెరగడం అవసరమని పేర్కొన్నారు.అనంతరం గ్రామ నర్సరీలను సందర్శించాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఇక ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.భోజనం రుచికరంగా,పరిశుభ్రంగా ఉందో లేదో పరిశీలించి పిల్లలకు పోషకాహారంతో కూడిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రెడ్డి,సర్పంచ్ యాకమ్మ,ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి





**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

రాజపేట,మార్చి16(నిజంచెపుతాం )మండలంలోని దూదివెంకటాపురం, రేణికుంట గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.దూదివెంకటాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా గ్రామస్థులు సహకరించాలని కోరారు. గ్రామ సమస్యలను గ్రామసభలోనే చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు.అనంతరం రేణికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రంగా,పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. మంచి నీటి సౌకర్యాన్ని పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.తరువాత రేణికుంట గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు.అనంతరం రేణికుంట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను త్వరితగతిన అందించాలని సూచించారు. మార్చి 31లోపు వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దూది వెంకటాపురం సర్పంచ్ నరేష్, రేణికుంట సర్పంచ్ కర్రె వెంకటేష్, ఎంపీవో ఆవుల కిషన్, ఇంచార్జ్ ఏపీవో కర్ణాకర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవెల్లి మూసీ బ్రిడ్జికి రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మార్చి 16(నిజం చెపుతాం)దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రవెల్లి మూసీ బ్రిడ్జికి జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం రోజున బీబీనగర్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ భగత్ కు సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టి అర్ధాంతరంగా వదిలేసిన మూసీ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయుటకు అధికారంలోకి వచ్చి మూడవ బడ్జెట్ ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావలసిన నిధులు కేటాయించాలని అన్నారు.హైదరాబాద్ లో తేలికపాటి వర్షాలు పడితే చాలు బీబీనగర్ నుండి పోచంపల్లికి వెళ్లేందుకు రాకపోకలు బంద్ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి బంద్ కావడంతో చుట్టూ తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తుందని అన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం కోసం తక్షణమే బడ్జెట్ లో నిధులు కేటాయించి మూసీ బ్రిడ్జి పనులను పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల అవస్థలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు బాధ్యత వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు కేటాయింపచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్ నాయకులు లోకదాసు పవన్,కుమ్మరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఒంటరి మహిళకు ఆర్థిక సహాయం అందజేసిన జనసేన శ్రేణులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... మార్చి 16..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన దివ్య అనే మహిళ భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. ఆమెను ఆదరించడానికి తల్లిదండ్రులు,బంధువులు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆమె పరిస్థితిని గమనించిన కుందూరు గ్రామానికి చెందిన జన సేన నాయకులు కార్యకర్తలు కలిసి 25 వేల రూపాయలు ఆమెకు విరాళంగా అందజేసారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయం మేరకు ఆపదలో ఉన్న వారికి తగు సహాయం చేయాలనే ఉద్దేశంతో తమ వంతు సహాయం చేసినట్లు జనసైనికులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఈ ఆర్థిక సహాయం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిరుపేద ఒంటరి స్త్రీ కి అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన జనసైనికులను నియోజవర్గవ్యాప్తంగా పలువురు ప్రముఖులు అభినందించారు.

# జిల్లాలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు..





**---- పొట్టి శ్రీరాములకు ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు..**

కాకినాడ మార్చి 16 (నిజం ప్రతినిధి):తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో తన జీవితాన్నే ఆత్మార్పణం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ మూల పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాకినాడ సీబీఎం స్కూల్ సెంటర్, ఫెలోషిప్ చర్చ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను జిల్లా అంతటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు ప్రజలకు కోసం తన జీవితాన్నే అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఆయన చేసిన త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.శ్రీనివాసరావు, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరరావు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, ఎంహెచ్ఓ డా. పృధ్వీచరణ్, ది యాంగ్ మన్ వైశ్య అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 498 అర్జీలు..



కాకినాడ, మార్చి 16 (నిజం ప్రతినిధి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో డా.టి.తిప్పే నాయక్, సీపీవో పీ.త్రినాథ్, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహా నాయక్, డీఎల్పీవో పి.వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 498 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ సమస్య మరల పునరావృతం కాకుండా అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వెల్లివిరిసిన సోదరభావం: ఎం.ఏ. సమీర్ ఆధ్వర్యంలో ఘనంగా 'గ్రాండ్ దావత్-ఏ-ఇఫ్తార్





**హరిహర ఫంక్షన్ హాల్‌లో ఘనంగా దావత్-ఏ-ఇఫ్తార్ 11 మసీదుల ముస్లిం సోదరుల కలయిక**

వేములవాడ మార్చ్ 16 ( నిజంచెపుతాం )పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో 'గ్రాండ్ ఇఫ్తార్' విందు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించబడింది. పట్టణ మాజీ ఖాజీ, దివంగత జనాబ్ హబీబ్ ఖాన్ సాహెబ్ మనవడు ఎం.ఏ. సమీర్ మరియు అసీం ఖాన్ వారి సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక హరిహర ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకకు వేములవాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని 11 మసీదుల నుండి ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రోజంతా ఉపవాసం ఉన్న భక్తులందరూ ఒకే వేదికపై చేరి ప్రార్థనలు నిర్వహించి, ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఇది స్థానిక ముస్లిం సోదరుల మధ్య ఉన్న ఐక్యతకు, సోదరభావానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎం.ఏ. సమీర్ మరియు వారి సోదరులు మాట్లాడుతూ.. తమ తాతగారు హబీబ్ ఖాన్ గారు చూపిన సేవా మార్గంలో నడవడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం ముస్లిం మత పెద్దలు లోక కల్యాణం, దేశ సౌభాగ్యం మరియు శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది.

# రూ. 21.50 లక్షలతో కొత్త వాహనాల కొనుగోలు: ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు

వేములవాడ మార్చి 16 ( నిజంచెపుతాం )పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి: మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ ప్రారంభంమున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు మరియు వాటర్ ట్యాంకర్ ట్రాలీని సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మున్సిపల్ కమిషనర్ మరియు పాలకవర్గ సమక్షంలో ప్రారంభించారు. సుమారు 21.50 లక్షల వ్యయంతో వీటిని కొనుగోలు చేసినట్లు చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీకి ఇప్పటివరకు 6 ట్రాక్టర్లు ఉండగా, చెత్త సేకరణకు మరిన్ని వాహనాలు అవసరమని గుర్తించి వీటిని సమకూర్చుకున్నామని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త పాలక వర్గం ఏర్పడిన తర్వాత పట్టణంలో ప్రధానమైన శానిటేషన్ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ వాహనాలు కొనుగోలు చేశామని వివరించారు. మరో కౌన్సిలర్ తుమ్ మధు మాట్లాడుతూ కొత్త పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరి సహకారంతో పట్టణాన్ని మరిన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



వేములవాడ మార్చి 16 ( నిజంచెపుతాం )రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రుద్రంగిలో బీజేపీ నిరసన: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వోకు వినతి



వేములవాడ మార్చి 16 ( నిజంచెపుతాం )ప్రభుత్వ హామీలు గాలికే.. రెవెన్యూ కార్యాలయం వద్ద బీజేపీ నేతల ధ్వజంసర్టిఫికెట్ల జాప్యంపై ఆగ్రహం: విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని వేణుగోపాలరావు డిమాండ్రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కర్ణబత్తుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి మరియు రైతు భరోసా వంటి పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్యాల శ్రీనివాస్, గండి శ్రీనివాస్, బలగం శ్రీధర్, అల్లూరి అశోక్ రెడ్డి, లౌద్య శ్రీనివాస్, అక్కినపల్లి నర్సయ్య, బాసని దయానందం, మరిపెల్లి దశరథం, రాచకొండ గంగ నరసయ్య, గసికంటి వెంకటి, చెట్పల్లి జనార్ధన్, కాసోజు వంశీ, మోతె నితిన్, నెవురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6గ్యారెంటీలు అక్కరకు రాని గ్యారెంటీలుగా మారాయి



**బిజెపి రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు**

ఇల్లంతకుంట మర్చి 16(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ వైఫల్యాలపై మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు అడిచెర్ల రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా అడిచెర్ల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు,హామీలపై చేతులు దులుపుకుంటున్నారు ఆరూగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజల కు అండగా నిలుస్తుందని,ఎలాంటి పోరాటానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, కొలనురు ముత్తవ్వ, బత్తిని స్వామి, మామిడి హరీష్, దాసరి శ్రీనివాస్, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, దూది సుధీర్,కరికే నవీన్, మారవేణి రాజు గుంటి మహేష్ భూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, పిల్లి గోపాల్,దండ్ల సురేష్,బొల్లం రామ్ సాగర్ ,అంతగిరి అనిల్, దుర్మట్ల ప్రశాంత్. పినికాసి అనిల్, పరుశరాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**గాలికుంటు నివారణ టీకాల ప్రచార రథం ప్రారంభం**




వేములవాడ మార్చి 16 ( నిజం చెపుతాం )పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బందిపశు26టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,పశు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**-- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**




ఆలేరు మార్చి 16 (నిజం చెపుతాం)ఆలేరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంపై జరిగిన దాడిని రమేష్ తీవ్రంగా ఖండించారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ళ రమేష్ మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్ బోడుప్పల్ ప్రాంతంలో ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్లిన సమయంలో కొంతమంది వ్యక్తులు ఆయన ఇంటిపై కోడిగుడ్లు,టమాటాలు,రాళ్లతో దాడి చేసి ఇంట్లో ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు.ఈ ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించే వ్యాఖ్యలను మానుకోవాలని,దళితులపై దాడులను ప్రోత్సహించే విధంగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శించారు.మందుల సామెల్‌కు ఏవైనా అభ్యంతరాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు?24 గంటల్లో ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పకపోతే ఈ విషయాన్ని దళిత వర్గాల అవమానంగా పరిగణించి ఎమ్మార్పీఎస్ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.దాడికి పాల్పడిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.